ఆగస్టు - 2021

₹30

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD

108







- తెలంగాణ దళిత బంధు
- సాంకేతిక రంగంలో బిగ్‌డేటా
- రామప్ప దేవాలయానికి విశ్వమంతా గుర్తింపు
- సామరస్య పర్యావరణం - అభివృద్ధి-పరిరక్షణ

ISSN 2581-3188

# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 9 సంచిక: 12 పేజీలు: 60

ఆగస్టు - 2021

సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

ఫొటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

కవర్‌పేజీ
**కొలిమి**

చిత్రాలు
**కూరెళ్ల శ్రీనివాస్**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
ఆజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

RESOURCE CENTRE
DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288 Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com

**కృతజ్ఞతలు**
దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు
సలహాలు, సూచనలు అందించిన
వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.

# లోపలి పేజీల్లో...




గుండేరావు హర్కారే ........ ఆచార్య మసన చెన్నప్ప ........ 6
కలలు నిజమైన వేళ... (ఎడిటోరియల్) ........ ఎం. వేదకుమార్ ........ 7
చరిత్రకెక్కిన హైదరాబాద్ మెడికల్ స్కూల్ ........ సంగిశెట్టి శ్రీనివాస్ ........ 9
అడుగడుగున కథ ఉంది 'సుల్తాన్ బజార్' ........ పరవస్తు లోకేశ్వర్ ........ 13
రెండో పులకేశి హైదరాబాదు రాగిరేకు శాసనం ........ ఈమని శివనాగిరెడ్డి ........ 15
వరల్డ్ ఫొటోగ్రఫీ డే ........ ఎస్.కె. శ్రీహరి ........ 18
సామరస్య పర్యావరణం - అభివృద్ధి - పరిరక్షణ ........ డా॥ ఆర్. సీతారామారావు ........ 19
జాంబపురాణం - ప్రదర్శనా వైవిధ్యం ........ డా॥ గడ్డం వెంకన్న ........ 21
బిగ్‌డేటా..!! ........ పుట్టా పెద్ద ఓబులేసు ........ 23
మన రామప్పకు విశ్వమంతా గుర్తింపు ........ సువేగా ........ 27
తెలంగాణ దళిత బంధు ........ కట్టా ప్రభాకర్ ........ 31
రిప్ వాన్ వింకిల్ ........ మంగారి రాజేందర్ (జింబో) ........ 40
నిప్పుల కొలిమే... జీవనాధారం ........ సువేగా ........ 41
కొడవటిగంటి సైన్స్ రచనా ప్రణాళిక ........ నాగసూరి వేణుగోపాల్ ........ 44
గణపురం గుళ్ళ విఖ్యాత పసాయిత గణపతిరెడ్డి ........ శ్రీరామోజు హరగోపాల్ ........ 47
భూ పరిమాణ శాస్త్రం - సర్వేల విధానం| ........ డా॥ లచ్చయ్య గాండ్ల ........ 51
జీవాన్ని పోషించే పద్ధతులు ........ అవిలోయిన స్వామి ........ 55
మార్పిడి (కథ) ........ బాల చెలిమి ........ 57

'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# సామరస్య పర్యావరణం - అభివృద్ధి - పరిరక్షణ

అభివృద్ధి, పరిరక్షణలనేవి పర్యావరణ చింతనలో తరచుగా ప్రస్తావితమవుతూ ఉంటాయి. అభివృద్ధి వాదులు పరిరక్షణ గురించి ఆలోచించరని పర్యావరణ వాదులు పేర్కొంటూ ఉంటారు. పరిరక్షణ వాదులు అభివృద్ధిని అడ్డుకుంటూ ఉంటారని అభివృద్ధి వాదులు అభియోగం మోపుతూ ఉంటారు. పర్యావరణ చింతనలో ఈ రెండూ ఒకదానికొకటి విరుద్ధమైనవిగా, పరస్పరం వ్యతిరేకించుకునేవిగా కనబడుతూ ఉంటాయి. వాస్తవానికి ఈ రెండూ పార్శ్వాలు లేదా పక్షాలు ఒకదానితో ఒకటి ఏకీభవిస్తూ ఒక సయోధ్యను సాధించవచ్చు. సామరస్య పూర్వకంగా వ్యవహరించవచ్చు. కారణాలు ఏవైనా గానీ అభివృద్ధికి, పరిరక్షణకు మధ్య ఒక వైషమ్యం ఎప్పుడూ కొనసాగుతూ ఉన్నట్లుగా గమనించగలం. ఆ వైషమ్యం మరింతగా ఈ రెంటి మధ్య దూరాలను, అంతరాలను పెంచుతూ పోవటం కంటే ఎక్కడో ఒక దగ్గర వీటిని మరింత సాన్నిహిత్యంలోకి తెచ్చే ప్రయత్నం జరగాలి. ఆ ప్రయత్నాన్ని ఇటీవలి కాలంలో సయోధ్యపర్యావరణంగా భావించటం జరుగుతూ ఉన్నది.



అభివృద్ధికి మూల్యంగా పరిరక్షణను వదులుకోవలసిన అవసరం లేదని, పరిరక్షణ కారణం సాకుగా అభివృద్ధిని ఆపుకోవలసిన, నిరోధించాల్సిన పనిలేదని కూడా 'సామరస్య పర్యావరణం' అనే భావన మనలను ఆలోచింపజేస్తున్నది.

మానవాళి సహజ ప్రపంచం లేదా ప్రకృతి మీద అపరిమితమైన ఒత్తిడిని వనరుల విషయంగా విధిస్తూ వస్తున్నది. మానవ ఆర్థిక సంక్షేమాన్ని త్యాగం చేయకుండానే భూమి మీద మనుగడ సాగిస్తున్న అనేక జీవజాతులను కాపాడుకోగలమనే విషయంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. లేదా ప్రజలు చర్చించుకునే విధంగా ప్రేరేపణ ఇవ్వాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అసలు మానవ కార్యకలాపాల మధ్య భూమండలం మీది జీవజాతులు ఎలా మనగలుగుతాయనేది ఎప్పుడూ ప్రశ్నార్థకమే. మానవాళి తన అభివృద్ధిని, తన సంక్షేమాన్ని మాత్రమే చూసుకోకుండా ఇతర జీవ జాతుల అభివృద్ధి, సంక్షేమంతోటే తను అభివృద్ధిమవుట ఉంటుందనేది గుర్తించగల చైతన్యం, అవగాహన పెంపొందాలి. ఎకాలజీకి ఎకనమిక్స్‌కి జరుగుతున్న యుద్ధం, ఘర్షణ నివారింపబడాలంటే పరిసరాలతో స్నేహపూర్వక సంబంధాలను ఏర్పరచుకోవాలి. మానవ సంస్కృతి, నాగరికతలు భూమిమీది మానవేతర జాతులను మట్టుబెట్టకుండా వాటి అంతానికి, అంతరింపుకు కారణం కాకుండా జీవించడం నేర్చుకోవాలి. అందుకు కావలసింది ఇతర మానవేతర ప్రాణులు, జీవ జాతులలో కలసి జీవించటం, ఈ భూమిని పంచుకోవటం జరగాలి. అంటే మానవ ఆవాసాలను ఉద్దేశపూర్వకంగా ఇతర జీవరాశులలో పంచుకొనేందుకు సంసిద్ధులం కావాలి. పర్యావరణ తాత్త్విక అవగాహనలో ఈ సయోధ్య పర్యావరణం లేదా సామరస్య పర్యావరణం ఇస్తున్న ఆలోచన ఇదే. అంటే మన పర్యావరణ అవగాహన చైతన్యంలో మన పరిసరాలలో ఎవరు పర్యావరణ వ్యవస్థల పునరుద్ధరణకు పర్యావరణ పరిరక్షణకు ఎటువంటి యాత్రాలు చేస్తున్నారో వాటిని అధ్యయనం చేయాలి. అవగాహన పెంచుకోవాలి. తద్వారా వచ్చే చైతన్యాన్ని ఉమ్మడిగా పంచుకోవాలి. మానవేతర జీవజాతులలో మనం పంచుకోవలసినది ఎంతయినా ఉన్నది. నిజానికి ఇటువంటి అవగాహనా చైతన్యాలు మన జీవన విధానంలో ఎన్నయినా కనిపిస్తాయి. ఒక వ్యవసాయం మీద ఆధారపడిన రైతు కుటుంబం పాడికోసం రెండు పశువులను పెంచుకుంటే ఆ పశువు ఇచ్చే పాడి మొత్తాన్ని స్వీకరించడు. దాని సంతతికి ఒక భాగం వదిలి తక్కిన మూడొంతుల పొదుగును పిండుకోవటం అనేది గ్రామ సీమలో మనం చూసిందే. అయితే పాడి పరిశ్రమగా మారాక పాడి పశువులకు ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ ఇచ్చి మరీ పొదుగు పిండేయటం, పొదుగుకు